శ్రీమాధవశతకము

23

12981

[illegible]

శ్రీమాధవ శతకము.

[illegible]

[illegible] B. H. B. S. ఉపాధ్యాయుఁడు [illegible]

[illegible]

[illegible] విశ్వబ్రాహ్మణ కులజుఁడగు [illegible]

[illegible]

[illegible]

[illegible] ముద్రాక్షరశాలయందు

[illegible]

[illegible] 1000 [illegible]

1930

[illegible] [PRICE Rs. 0-4-0.

శ్రీ మాధవ శతకము



గ్రంథకర్త:

డి. బాబుసాహేబు B. H. B. S. ఉపాధ్యాయుడు

సింహాద్రిపురము.



శ్రీ [illegible]గారు పరమాప్తమిత్రులును, బ్రహ్మశ్రీ విశ్వబ్రాహ్మణ కులజుండగు

య. కొండాచారిగారి ప్రోత్సాహముచే,

ప్రొద్దుటూరు:

శ్రీ కన్యకాపరమేశ్వరీ, ముద్రాక్షరశాలయందు

ముద్రింపబడెను.

మొదటికూర్పు 1000 ప్రతులు.

1930

 [PRICE Rs. 0-4-0.



గ్రంథకర్త.

విజ్ఞప్తి.

ఉ॥ కొండలబంటి కోట్లుగను ♦ గొన్నను మాతృభాషకున్ జెప్పుమం
దుండక పోవు లోపములు ♦ నొప్పులు తోడెములెల్ల బాపనే
రెండవకూర్పునందు నవ ♦ రింతు భవత్కృపకేను పాత్రుడనై
యుండి కవీంద్రులార కడు ♦ నోరిమదీని ననుగ్రహింపరే?

శ్రీ దొండ్లవాగు పురనివాసులగు
మ-రా-రా-శ్రీ చప్పిడి గొల్లారెడ్డిగారి వెంకటరెడ్డిగారు.

సీ॥ మాతృభాషాసేవ ♦ మరువక యేప్రొద్దు
సంతసంబు నొనర్చు ♦ సత్య ధనుడు
సజ్జన సంఘంబు ♦ సౌఖ్యపాళిని నింప
నెగడుచుండు ఘనుండు ♦ నీతివిదుడు
పెదసాదలం గృప ♦ నాదరంబున నెప్డు
బిడ్డలవలెం జూచు ♦ ప్రియతముండు
గురుజనసేవయే ♦ నిరతంబు నొనరించు
పరమపావనుడగు ♦ భక్తవరుడు

తే. గీ॥ రెడ్డి! కొలమున వేలుపు ♦ గడ్డి యౌతం
డనంగ సీ. జి. వెంకటరెడ్డి ♦ యశముగాంచె
నట్టి మనుజునవస్యన ♦ కంకితముగ
నిచ్చెనో భక్తి శతకంబు ♦ నిచ్చినాడ.

పీఠిక.

సహృదయులారా!

నేనల్లిబిల్లిగాఁ గొన్ని బొల్లుపద్యము లల్లుచుండ నాస్నేహితులుఁ గొందఱు సాంఘిక రాజకీయాద్యనేక లోక వ్యవహార భక్తినీతులచే నలరారు పొత్తంబొక్కటి సింహాద్రిపురాధీశుని పేర విరచింపుమన మాధవశతకంబను నీచిన్ని పొత్తంబు జగద్రక్షకభక్త సంధాయకుఁడగు పరమేశ్వరుని కృపవలనఁ బూర్తి నొందించితిని. ప్రారంభకుఁడ నగుటచే నిందెన్నియో లోపము లుండవచ్చును. "చెఱకునకు వంకబోతేమి చెఱకుతీపి" యను నార్యోక్తి మదనిడి నాదోసఁగులనువీడి నొప్పులఁ గొందురని వేడువాఁడ.

మఱియు నన్నింతటి కార్యమునకుఁ బురికొల్పి నావిషయమగు వ్యయప్రయాసముల కోర్చి నా శ్రేయమే గోరుచుండు మ. రా. రా. శ్రీ మిఠాయిగిర్ బుడ్డేసాహెబు, యస్. కొండాచారిగారికి నాకృతజ్ఞత.

మాసపత్రికాంతర్గతములగు పది నీతిపద్యము లిందుఁ జొందుపరుపఁ బడినవని చదువరులు గ్రహింపనగు.

ఈపుస్తకము నామూలాగ్రముగఁ జదివి యభిప్రాయములను వ్రాసి నన్నుత్సాహవంతునిగా నొనర్చిన మ. రా. రా. శ్రీ అంబడి సుబ్బరాయుఁడు, ఎల్. వెంకటరమణయ్యగారికి నాకృతజ్ఞతాభివందనములు.

సింహాద్రిపురము.
15—2—1930.

ఇట్లు, సుజనవిధేయుఁడు,
డి. బాబుసాహేబ్.

అభిప్రాయములు.

శ్రీ మాధవశతకము. ఇది కడపజిల్లా పులివెందుల తాలూకా సింహాద్రిపురము బోర్డు హిందూ యెలిమెంటరీ బాలుర పాఠశాల సహాయోపాధ్యాయుఁడగు, ఎడి. బాబుసాహేబుగారిచే రచింపఁబడిన యొక తెలుఁగు శతకము. సాధారణముగా ఆస్తికులగువారికి నవవిధ భక్తులలో నొక్కమార్గమగు నామస్మరణము శతకరూపమున చేయఁబడుట పరంపరగా వచ్చుచున్నది. ఇందు శతకనియమము చక్కఁగా ననుసరింపఁ బడియున్నది లోకరక్షకుఁడగు మాధవశబ్దమకుటముచే నలరారుచుండుటంబట్టి చదువువారికి వినువారికి ముక్తిప్రదాయక మగును. ఇందు కేవలము శతకవిధానద్వయముగు భక్తినీతులేగాక సాంఘిక, రాజకీయాద్యనేక లోకవ్యవహార విషయము లిమిడ్చబడి యున్నవి. కవి ప్రారంభకుఁడైనను పద్యములు సరళపద పూరితములై పాఠకులకు వేద్యములై, శ్రోతలకు హృద్యములై నెలరారుచున్నవి. కాన నీచిన్నిపొత్తము పండితులకేగాక పామరాది సకలజనంబులకుఁగూడ పఠనీయమైనదని నాయాశయము.

చ॥ నలుపువిషంబులో నడచి ♦ నర్మిలినిర్మల శుభ్రచంద్రునిం
దలధరియించు శంభుగతి ♦ నల్లనిమచ్చను లోనఁదాచి వె
న్నెల గురియించు చంద్రుగతి ♦ నేర్పరు లీదగు కూర్పునందునన్
గలుగు దొసంగులన్ విడిచి ♦ గైకొనమెప్పును నొప్పులొప్పుగాన్

పులివెందుల.
1—1—1930

అంబటి సుబ్బరాయుఁడు,
అష్టావధాని, బి. ఎ. ఆనర్స్.

ఇందిరాహృదయారవిందుఁడగు మాధవ స్తోత్రయుతంబును భక్తిరసపూరితంబును, పరమపవిత్రంబును, నాముష్మిక ఫలప్రధానంబునగు నీ మాధవశతకము నామూలాగ్రముగఁ దిలకించితి. ఇయ్యది సింహాద్రిపుర నిలయుండైన శ్రీమాధవస్వామి కంకితముఁ గావింపఁబడి, శ్రీయుత బాబుసాహెబుగారిచే మృదుమధురశైలినిఁ గదళీపాకమున సొంపులొలుకు పలుకులచే లిఖియింపంబడి, భక్తి ముక్తి ప్రధానమై యలరారుచున్నది. మహమ్మదీయ మతావలంబకుఁడయ్యు, హిందూమతాసక్తుఁడై యీశతకరచనకుఁ బూనుటఁజూడ నీకవియొక్క మతసమానమునుఁ దెల్పుటయేగాక నతని నిష్పక్షపాత బుద్ధినిసైతము జాటుచున్నది. ఆంగ్లభాషాపదప్రయోగము, దేశభక్తుల ప్రశంస, కులవృత్తి నిర్ధారణ, చీట్లాట, సురాపానాది దురాచార విసర్జనము మున్నగు విషయము లిందుఁ గొందుపరచుటచే యితని యన్యభాషా పరిచయమును, దేశభక్తిని, సద్వృత్తిని వెల్లడించుచున్నది. ఈశతకరాజ మత్యంత శీఘ్రగతిఁ విస్తరిల్లి యీకవిగారి కనంత సుకీర్తిని మాధవస్వామి చేకూర్చునని నాదృఢనమ్మకము.

పులివెందుల.
30—1—30.

ఇట్లు,
ఎల్. వెంకటరమణయ్య, ప్లీడరు.

శ్రీ గురవేనమః

శ్రీ

మాధవ శతకము.



శా॥ శ్రీకాంతా సుగుణాతిరేక విభవ ♦ శ్రీపోషితాఖండ భూ
మ్యాకాశావరుణస్థితాఖిల సజీ ♦ వాజీవ నాట్యక్రియా
వ్యాకోచాత్మ! లసత్కృపాకలిత దృ ♦ గ్వ్యాపార పారీణ ధ
ర్మైకారంభుడ పద్యరత్నముల హా ♦ రంబియ్యదే మాధవా! 1.

చ॥ తెనుఁగున కొన్ని పద్యములు ♦ దేవర కేశవ నీకొసంగగా
మనమునఁ గోర్కెఁ బుట్టె యను ♦ మానము లేక రచింపఁ బూనితిన్
నెనరొకయింత యిచ్చినను ♦ నేర్పరిఁ జేయవె పాపదూర మే
ల్గానముల ప్రోగుయీవెగద ♦ కుంజరహాద్రి పురీశ మాధవా! 2.

ఉ॥ చారుకవీశ్వరోత్తముల ♦ సద్గుణ శీలుర వ్యాసముఖ్యులా
ధీరుల కాళిదాసులను ♦ తిక్కన నన్నయ పాపరాజులన్
సారముదంబునందలఁచి ♦ సాహితి లేకన చెప్పఁ బూనినిం
గోరినుతింతు నామదిసి ♦ కుంజరహాద్రి పురీశ మాధవా! 3.

ఉ॥ ఆరయలేదు చందముల ♦ నత్షులఁ జూడఁగ లేదు కావ్యముల్
ధీరతతోఁడఁ జెప్పితిని ♦ దేవర నీదయఁ గాదె నాకు వి
స్ఫారముదంబునించె నికఁ ♦ బాయని బత్తిని నామనంబునన్
కోరినుతింతు పద్యముల ♦ కుంజరహాద్రి పురీశ మాధవా! 4.

చ॥ శ్రవణము చెప్పఁబూనితిని ♦ కంజవిలోచన మిమ్ముఁ గూర్చి నే
దవిలి రచించు నీశతక ♦ ధాతవు నీవు మదీయ పద్యముల్
భువినిఁ బ్రసిద్ధి యౌనటులఁ ♦ బొల్పెనలార నొనర్చి ప్రోవుమో
కువలయ మేచకాభ్ర నిభ ♦ కుంజరహాద్రిపురీశ మాధవా! 5

ఉ॥ వందనమయ్య! భక్తజన ♦ వందిత మోక్ష ఫలప్రదాయకా!
వందనమయ్య! రామ రఘువంశ కులోద్భవ జానకీధవా!
వందనమయ్య! దైత్యకుల ♦ వార్ధివినాశన భక్తపోష! నా
కుందగ మోముఁజూపుమిక ♦కుంజరహాద్రి పురీశ మాధవా! 6.

ఉ॥ శ్రీమహిళా మనోరమణ ♦ చిన్మయరూప రవిప్రతాప నా
స్వామి ఖగేంద్రగామి ఏల ♦ సద్భృతి భూమిపరాక వేమి? రా
వేమి? భవత్సుతుల్ గరుణ ♦ నేలఁ దలంపవదేమి న్యాయమో
కోమల నీలదేహ! నర ♦ కుంజరహాద్రి పురీశ మాధవా! 7.

మ॥ ధరయందుండిన సర్వతీర్థముల సం ♦ దర్శించితిన్ భక్తిమై
పరిశీలించితి వేదపాఠములఁజె ♦ ప్పఁగ వింటి మీలీల లే
కరుణా సాగరుఁడంచుఁ గోవిదులు వ ♦ ర్ణించింప విన్నాఁడసు
ధర సింహాద్రిపురీశ? భక్తవరదా ♦ దైత్యాంతకా? మాధవా!8

ఉ॥ ధారుణి సోమకాసురుఁడు ♦ దర్ప మెలర్పఁగ నేగు దెంచియున్
ధీరతతోడ వేదములఁ ♦ దీవ్రగతిం గొనిపోయి వార్ధిలో
దూరిన మత్స్యమైయతనిఁ ♦ ద్రుంచియు వేదము లబ్జసూతికిం
గూరిమితోడ నీవెమును ♦ కుంజరహాద్రి పురీశ మాధవా! 9.

ఉ॥ ధీరత దివ్యులాశరుల ♦ తీ త్వరతోడఁ బయోధిఁ జిల్కఁగా
మేరువు భారమై మునుఁగ ♦ మేలిమి మూపునదానిఁదాల్చి సొం
పారెడు కూర్మరూపమును ♦ బాయక బొల్చి సురాళిఁ బ్రోచుచిం
గోరిక లూరవేఁడెదను ♦ కుంజరహాద్రి పురీశమాధవా! 10.

చ॥ ధరణినిఁ జుట్టఁజుట్టుకొని ♦ ధైర్యమునం గొనిపోవునట్టియా
సురఁదుఁజంపి లోకముల ♦ సుస్థితి నొందఁగఁ జేసినట్టి యా
కిరివరరూప నాకొదవు ♦ కిల్బిషము ల్తొలగింతు వంచు నే
గురుతరభక్తిఁ గొల్చెదను ♦ కుంజరహాద్రి పురీశ మాధవా! 11.

చ॥ హరినిఁ దలంప వద్దనుచు ♦ నాసురవైరి కుమారుఁ బట్టియుం
గరము భరింపరాని బలు ♦ కష్ట చయంబులఁ బుత్రునొంపఁగా
కరమును రక్తిబాలుఁ గృపఁ ♦ గాచితి వ్రీళల నన్నుఁగావు మే
గురుతరభక్తి గొల్చెదను ♦ కుంజరహాద్రి పురీశ మాధవా! 12.

ఉ॥ సామజపోషణా! బలిని ♦ చయ్యన మూడడుగు ల్యాచింప నీ
భూమిని నిమ్ముటంచడిగి ♦ పొందుగఁ గ్రిందికివానిఁ ద్రొక్కి సు
త్రాముని స్వర్గనాథుగను ♦ దారతఁ జేసిన వామనా! లస
త్తోయముల నీలదేహవర ♦ కుంజరహాద్రి పురీశ మాధవా! 13.

చ॥ కరమున గొడ్డలంది నృప ♦ కంఠములం దునుమాడి తత్కచే
బరములఁ బారునెత్తుటనె ♦ పైతృక తర్పణ మాచరించి యా
ధరణిని వాడె విప్రులకు ♦ దారత నిచ్చిన జామదగ్న్య! నీ
గురుఁడని నమ్మికొల్చెదను ♦ కుంజరహాద్రి పురీశ మాధవా! 14.

చ॥ వనచర వల్లభుంగలసి • వార్ధికి సేతువుఁగట్టి రావణా
ద్యనిమిష వైరులందునిమి • యంత విభీషణు నాశ్రితుంబునన్
ఘనముగ లంకకున్ బ్రభుఁ • గా నొనరించిన రామమూర్తివిన్
గొనకొని మ్రొక్కి వేఁడెదను • కుంజరహాద్రిపురీశమాధవా! 15

ఉ॥ పాండవ యజ్ఞవాటి శిశు • పాలుఁడు మిమ్ముల నిందఁజేసి ను
ద్దండ తరంబుగాఁ నచటి • ధర్మజు నెంతయుఁ దూలనాడఁగా
ఖండనజేసి యజ్ఞమునుఁ • గావవె భూనుత దీనపోషణా
కుండలిరాట్ శయాన! వర • కుంజరహాద్రి పురీశమాధవా!16.

ఉ॥ ధారుణి విప్రకల్పితకు • తంత్రవిలోలత యోగహోమ వా
మార భటీపటుత్వమున • నత్యధికాఘతరంబగుం గ్రియల్
మారణ హింసలన్ మనుఁగ మాన్పగ తత్క్రియ బుద్ధరూప
మున్। గూరిమిదాల్చి తీవెగద • కుంజరహాద్రి పురీశమాధవా!

చ॥ కరమవి నీతిజాతులిలఁ • గ్రాలుచ ధర్మము నాచరించుచున్
బరగ నసత్యనీతులు ప్ర • భావముతోఁడఁ జరించుచున్ సదా
వరనిజ భక్తులన్ వ్యథల • పాలొనరింపగఁ జూచుదుష్టులన్
గురిసమయించు కల్కిహరి! కుంజరహాద్రి పురీశమాధవా! 18.

చ॥ శ్రుతులను నేర్పరించి పరి • శోధనజేసి తదర్థభావ సం
గతులఁ బురాణ సంతతులఁ • గల్పనఁజేసి సమస్త చేతనా
ధృతి వెలయించి పోల్చిన ము • నీశ్వరు లాత్మల నిన్భజింపరే
కుతుకముతోడ నెప్డు వర • కుంజరహాద్రి పురీశ మాధవా! 19.

ఉ॥ శ్రీరమణీ మనోరమణ! శీఘ్రమె మిమ్ముల రమ్మటంచు ముం
బారునిఁ బంపినంతనె య • పార ముదంబున నేగుదెంచి యా
కూ్రరులఁ దోలిభీమసుత • రుక్మిణి భార్యగ నేలినట్టె నిం
గోరికదీరఁ గొల్చెదను • కుంజరహాద్రి పురీశ మాధవా. 20.

చ॥ సురల మొరాలకించియును • సూర్య కులంబున రామమూర్తివై
ధరజనియించి సాధులగు • తాపస వర్యులఁ బాధఁజేయు నా
పరమ దురాత్ములం దునిమి • పాలనఁజేసిన జానకీపతీ!
గురుతరభక్తి నింగొలుతు • కుంజరహాద్రి పురీశ మాధవా! 21.

చ॥ కరివరదా ముకుంద నను • కావవె యంచు నుతించి నంతనే
పరుగునవచ్చి ద్రోవదికిఁ • బన్నము వాపియు పాండవేయులం
దిరమగు ప్రేమమోద శర • ధిన్ దగఁ దేల్చినయట్టి నిన్ను నే
గురుతరభక్తిఁ గొల్చెదను • కుంజరహాద్రిపురీశ మాధవా! 22.

ఉ॥ ఏమహనీయు పాదముల • నేహనుమంతుఁడు భక్తిఁ గొల్చె నా
సోమకిరీటి యేవిభుని • సొంపగు నామము నుచ్చరించె నా
రాముఁడు పంక్తికంథరు వి • రాముఁడు నీవనికొల్తు భక్తినై
కోమల నీలదేహవర • కుంజరహాద్రి పురీశ మాధవా! 23.

చ॥ నమలిన పండ్లుఁదెచ్చి యివి • నాణెములైనవి రామయంచు మీ
కమిత ప్రసక్తి నివ్వఁగొని • యాశబరీసతి భక్తిమెచ్చి వే
గమ ఫలరాజముల్ దిని య • కల్మష భక్తగ స్వీకరింపవే
కుముదవి నీలగాత్ర వర • కుంజరహాద్రి పురీశ మాధవా! 24.

ఉ॥ ఆరతభక్తిగాదె కపు, లందరు సేతువుగట్టనేర్చి యా
పాతకులైన రాక్షసులఁ • బట్టి వధించి జయంబుఁ గాంచుటల్
భూతలనాథ మీకరుణఁ, బొందిరి కాని నిజంబుఁ జూచినన్
కోతులకెట్లు సాధ్యమది • కుంజరహాద్రి పురీశ మాధవా! 25.

ఉ॥ రా! రఘువంశ దీపయిటు • రా! మురమర్ధన దీనపాలనా
రా! రవిపుత్ర పోషయిటు • గార! నిలింపుల నేలుదేవ రా
రా! రవికోటి తేజయిటు • రారి! చరాచర విశ్వరూపనిం
గోరి నుతింతు నామదిని • కుంజరహాద్రి పురీశ మాధవా! 26.

ఉ॥ పిల్లనఁగ్రోవి నూదుచును, పెంపెసలారఁగ నెల్లవేళలన్
వల్లవి పిల్లలంగలసి • బంతుల నాడుచు నాలఁ గాయుచున్
మెల్లనఁ బ్రొద్దుఁ బుచ్చుదువ • మేయగుణంబున వారిఁగావనే
గొల్లల భాగ్యమా యదియు • కుంజరహాద్రి పురీశ మాధవా!

ఉ॥ సంగరరంగమందు బహు • శాత్రవులం జముప్రీటికంపి యా
యంగన సీతఁ జేకొనియు • నంచితలీల యయోధ్యఁ జేరి మా
తాంగము సంతసింపఁగను, హాయిగ రాజ్యము నేలినట్టి ముం
గొంగు పసిండి భక్తులకు • కుంజరహాద్రి పురీశ మాధవా! 28.

ఉ॥ నీ తనయుండు నాయువిడ • నిదు సతీమణి కల్మిలియ్య నీ
కూతురు భూతకోట్లవనిఁ • గూరిమిఁ బ్రోవఁగ సంతసంబునన్
భూతలమంత కుక్షినిడి • భూరిగుణంబున నేలునట్టి యో
కోతులపాలిదేవ వర • కుంజరహాద్రి పురీశ మాధవా! 29.

చ॥ పసితనమందె యాధ్రువుఁడు ♦ పాహిరమేశ జనార్ధనా! యటం
చనుమ తపంబుసేయఁ గడు ♦ నద్భుతమొందెడి విశ్వరూపునన్
బిసబిసవచ్చి డింభకుని ♦ ప్రేమలరారఁగఁ బ్రోచినట్టి నిం
గొనరినుతింతు నామదిని ♦ గుంజరహాద్రి పురీశ మాధవా! 30.

ఉ॥ మానవజన్మమెత్తి మది ♦ మాధవనామము నెంచకున్న న
మ్మానిసిసి యోగనిష్టలను♦మౌనముఁ బూనియుఁ జాలకాలమున్
మౌనియునైననేమి మఱి ♦ మంజులగాత్రము నెవ్వఁజేసి వెం
గోననునుండ నేమగును ♦ గుంజరహాద్రి పురీశ మాధవా! 31.

చ॥ పురుషవరా ననున్విడిచి ♦ పుచ్చెదవేమొ? యదెట్టులౌను నే
సరసవచోని గుంభనల ♦ సంతసమారఁగ భక్తుగాచుమేల్
పరమదయాకరుం డనుచు ♦ బ్రస్తుతిఁ జేసెద వాసుదేవ నీ
గురుకృపనుంచు నాపయిని ♦ కుంజరహాద్రిపురీశ మాధవా! 32

చ॥ జపతప దానధర్మముల ♦ జాడలెరుంగను స్నానసంధ్య ని
త్యపు విధులైనఁ దీర్చను య ♦ థావిధిగా హరివాసరాది పు
ణ్యపువ్రత మాచరించను నో ♦ నర్చను సజ్జన సేవలైన నం
గుపితు డటంచు వీడకుము ♦ కుంజరహాద్రి పురీశమాధవా! 33

ఉ॥ నామదిని నిన్ను సన్మతిని ♦ నారదముఖ్య మునీంద్ర సన్నుతా
సామజపోషణా! వినుత ♦ సాధుజనావన లోకపావనా
స్వామి జనార్థనా! కనుము ♦ సద్గుణశీల దయాంత రంగయో
కోమల నీలదేహ పర ♦ కుంజరహాద్రి పురీశ మాధవా! 34.

ఉ॥ ధీరతతో సురారులును ♦ దివ్యులు కొందఱుఁజేరి వార్ధిలో
మేరువునుంచి వాసుకిని ♦ మిత్రత జేసియుఁ దర్చినంతనే
ఘోరవిషంబుఁబుట్ట నది ♦ గొబ్బునమాన్పవె విశ్వరూపనిం
గోరినుతింతు నామదిని ♦ కుంజరహాద్రి పురీశ మాధవా! 35.

ఉ॥ దేవతలైన నిన్నుమది ♦ దేవర వేడఁగలేరు దుష్టర
క్ష్మోవరనాశ! మర్త్యుఁడన ♦ కుంఠితరీతి నుతింపఁ జాలన
న్నేవిధిఁ గాచెదో జగము ♦ లేలితివంచు దలంతునిన్ను నో
కోవిదవందితాంఘ్రి యుగ ♦ కుంజరహాద్రి పురీశమాధవా! 36.

ఉ॥ చల్లని పల్కులొల్కుచును ♦ సంతసముం గలిగింప నెంచియా
పల్లవపాణులం గలసి ♦ పంకజలోచన! యాట లాడుచుఁ
డుల్లమునందు హెచ్చుగను ♦ నుల్లసముంగొని వారిఁబ్రోవవే
గొల్లలభాగ్యమా యదియు ♦ కుంజరహాద్రి పురీశమాధవా! 37

చ॥ హరిహరి నాదుపాపముల ♦ నంతములై భువిసింజె నింక నే
కరణిఁ దొలంగు జీవనపు ♦ గాలము సన్నిహితంబు నాయెనే
వరుస విధించునో యముఁడు ♦ వారక కింకరులేమి సేతురో
గురుకృప నుంచరాదె! వర ♦ కుంజరహాద్రి పురీశమాధవా! 38

ఉ॥ తనయుఁ డదెట్టివాడయినఁ ♦ దత్సుతుఁ బ్రోవడె తండ్రి! యట్లునే
తనయుఁడ నీవుతండ్రివని ♦ తప్పక వేడితి భక్తినిప్డు నా
మనముననుండు దుఃఖమును ♦ మాన్పియు సారస నాభ వేగ చే
కొనిననుఁ గావుమయ్య! వర ♦ కుంజరహాద్రి పురీశ మాధవా!

చ॥ సమరమునందు సద్వరులఁ ♦ జాలఁగఁ గూలఁగఁ జేసినందుకై
శమనసుతుండు చింతిలఁగ ♦ శంతను పుత్రుని డాపుఁ జేర్చి వే
గమె వగమాన్చి ధర్మజుని ♦ గారవమారఁగఁ బ్రోచినట్టియో
కుముదవి నీలగాత్ర! వర ♦ కుంజరహాద్రి పురీశ మాధవా! 40.

చ॥ అనయము నీదు నామమును ♦ నాత్మనుజేర్చి భజించుటంగదా
సనకసనందనాదిముని ♦ సత్తములట్టి మహాత్ములైరి నా
మనమును నిగ్రహించియు స ♦ ముంచిత భక్తిని వేడువాఁడ చే
కొనినను బ్రోవరాదె వర ♦ కుంజరహాద్రి పురీశమాధవా! 41.

చ॥ శరనిధిదాటి భూమిజకు ♦ సంతసమారఁగనిచ్చి ముద్రికన్
తరుణి శిరోమణిం గొనియు ♦ దైత్యులఁ బెక్కుర నంజనీసుతుం
డరయఁగ సంహరించుటలు ♦ తావకనామ మహత్మ్యమే కదా
గురుతుగ నమ్మికొల్చెదను ♦ కుంజరహాద్రి పురీశమాధవా! 42.

ఉ॥ శంకర! వాసుదేవ! హరి! ♦ శౌరి! మురాంతక! విశ్వరూప!యో
పంకజనాభ! దీనరతి! ♦ భక్తజనావన! కృష్ణమూర్తి! నా
పంకములెల్లఁ బాపఁగదె ♦ పాపవిభంజన మానిరంజనా
కొంకక నిన్ను వేఁడెదను ♦ కుంజరహాద్రి పురీశ మాధవా! 43.

ఉ॥ పాండుతనూభవాగ్రజుఁడు ♦ భాస్కరపుత్రుని దాడికోడియా
ఖండలసూతిఁ దిట్టికఁడు ♦ కష్టపుఁ బల్కులఁ బల్క వాతఁడు
ద్దండత నన్నఁజంపఁజన ♦ ధర్మపు పల్కుల మాన్పినట్టి యో
కుండలిరాట్శయాన వర ♦ కుంజరహాద్రి పురీశ మాధవా! 44.

చ॥ పరమదయాలవాల! ముర ♦ భంజన! భూసుత! వాసుదేవ! యో
కరివరదా! ముకుంద! హరి! ♦ కంజవిలోచన! భర్మచేల! యో
సరసిజనాభ! యంచుమది ♦ సన్నుతిఁ జేసెద శ్రీనివాసనన్
గురుతరప్రేమఁ గావగదె ♦ కుంజరహాద్రి పురీశ మాధవా! 45.

ఉ॥ కంటిదయా స్వరూపుఁడవు ♦ గా, జగమెల్ల భరింప నీవగా
వింటి, ఫలప్రదాతవని ♦ వింటి, భజించెద భక్తితోడ శ్రీ
కంటఁ గనంగ నెంచు మన ♦ ఘా శరణార్థిని నన్ను వేగ చే
కొంటి వటంచు నమ్మెదను ♦ కుంజరహాద్రిపురీశ మాధవా! 46

ఉ॥ నీవు గుణాలరాసివని ♦ నిక్కము నీకథ లాలకించితిం
బావనమూర్తి నీవిమల ♦ పాదముల స్మరనమ్మినాడ న
న్నేవిధిఁ గాచెదో భువన ♦ జేతు నుపించుఁ దలంతునిన్ను నో
కోవిద వందనీయ వర ♦ కుంజరహాద్రి పురీశ మాధవా! 47.

ఉ॥ సారసనాభ యోగివరద ♦ చక్రి మురాంతక! వాసుదేవ! శ్రీ
చారుసువర్ణ చేల! వర ♦ సామజ పోషణ దీనపాలనా!
తారకనామ దివ్యగుణ ♦ దానవ భంజన మానిరంజనా
కోరినుతింతు నీ మదిని ♦ కుంజరహాద్రి పురీశ మాధవా. 48.

చ॥ జనకునిమాట నిల్పుటకు ♦ జానకితోనను జన్ముతోడఁ బ
ల్వనికినిఁ బోయియచ్చటన ♦ వార్య పరాక్రమ శాలురైన నా
దనుజుల నందఱిం దునిమి ♦ తాపసవర్యులఁ బ్రోచినట్టి నిం
గొనకొని మ్రొక్కి వేడెదను ♦ కుంజరహాద్రి పురీశ మాధవా!

ఉ॥ చేసితి పాపజాలములఁ ♦ జెప్పఁగరానివి దెల్వి లేక నే
జేసితి మోసకృత్యములఁ ♦ జెచ్చెరనీదగు భక్తకోటికిన్
దాసుఁడనైతి నిప్డునిను ♦ ధ్యానమొనర్చెద నెట్లుఁ బ్రోచెదో
కోసలరాజ్య భారవహ ♦ కుంజరహాద్రిపురీశ మాధవా! 50.

ఉ॥ నిండుమనంబుఁగల్గి కరు ♦ ణింపుము దోషము లెంచఁబోకు భూ
మండలి నుండునంతకు శ్ర ♦ మంబుల దూరముఁ జారఁదోలియా
ఖండల భోగభాగ్యములఁ ♦ గల్గఁజేసి ముదంబు నింపవే
కుండలిరాట్ఛయాన వర ♦ కుంజరహాద్రి పురీశ మాధవా! 51.

చ॥ వరదుఁడవంచు దీనజన ♦ వాంఛితముల్గ తేర్తువంచు బ
ల్మురిపెముతోఁడ భక్తులకు ♦ మోక్షమొసంగెడి వాఁడవంచు శ్రీ
కరుఁడవటంచు వేగమునఁ ♦ గాతువటంచును వేడువాఁడనీ
గురుకృపఁ జూపు నాపయిని ♦ గుంజరహాద్రి పురీశమాధవా! 52.

చ॥ స్థిరగతి లేదు నామనసు ♦ చిత్తము చంచలవృత్తిసుప్రియా
కరమగు కార్యజాలములఁ ♦ గైకొన నింద్రియపంక్తి లోలతన్
దిరుగు నిదేమిప్రాప్తమొకొ ♦ దీనదయానిధి భక్తపోష శ్రీ
గురువరబ్రోవగాదె వర ♦ కుంజరహాద్రి పురీశ మాధవా! 53.

ఉ॥ శ్రీయుత మైథిలీరమణ ♦ చిన్మయరూప! యకుంఠ తాంగనేఁ
బాయక నీదు నామమును ♦ బ్రస్తుతిఁ జేసెద వాసుదేవ! నా
రాయణ! కృష్ణమూర్తి! యసిరాత్రిఁ బవళ్లును గొల్చుచున్ సదా
కూయిడువాఁడఁ బ్రోవువర ♦ కుంజరహాద్రి పురీశ మాధవా! 54

ఉ॥ మాతయు తండ్రియుఁ సతియు • బంధులు మిత్రులు పుత్రవర్గ
ముల్। పాతక హేతు రూపులని • భావమునం దలపోసి నీగుణ
వ్రాతములం దలంతునను • వారలఁ బ్రోవుము జాలమేలయో
కోతులపాలిదేవ! వర • కుంజరహాద్రి పురీశమాధవా! 55

ఉ॥ దైవము ప్రాణమిత్రుఁడును • దాతయు దండ్రియు నీవయంచు నా
భావమునందు నెంచియు స • మంచిత భక్తిని వేడువాఁడ నన్
గావుము కావకున్నసను • కానలోఁ దూరినఁ బోవనిత్తునే
కోవిదముఖ్య పాళినుత • కుంజరహాద్రి పురీశ మాధవా! 56.

చ॥ పరులగృహంబుఁ జేరి పలు • పాట్లని జోదర రక్షణార్థమై
కరములఁ జాచివేడుతమ • గాదిలి మిత్రుఁగుచేలుఁ బ్రోవవే
యరయుము నన్నునట్టులనె • యంచితరూప దయాలవాలనే
గురుతరభక్తిఁ గొల్చెదను • కుంజరహాద్రి పురీశ మాధవా! 57

చ॥ ఎటిఁగి యెఱుంగలేకగడు • నగ్గులొనర్చితి మూఢచిత్తతన్
పరమవివేక హీనుఁడని • పాలనజేయక వీడఁబోకు నీ
చరణపయోరుహంబులను • స్వాంతమునం దిడినాడ వేగమే
గురుకృపనుంచు నాపయిని • కుంజరహాద్రిపురీశ మాధవా! 58

చ॥ పరిగమ పల్లవీకృతుల • చక్కఁగ నాడుచుఁ బాడుకొంచు నా
సురముని సర్వలోకములఁ • జూడఁగఁ గల్గెను దేవదేవనీ
చరితము పద్యరూపమున • సంతసమారఁగ నేరచింతునీ
గురుకృపనుంచు నాపయిని • కుంజరహాద్రి పురీశ మాధవా!

ఉ॥ గొల్లతలా యశోదకడ ♦ కుంజని వెన్నను దొంగలించె నీ
పిల్లడటన్న నారమణి ♦ ప్రేమతొ రోటికిఁ గట్టివేయఁగా
మెల్లఁగ రోటినీడ్చియు న ♦ మేయ బలంబును జూపినట్టియా
గొల్లఁడ వీవెగాదె వర ♦ కుంజరహాద్రి పురీశ మాధవా! 60.

ఉ॥ ఆతతభక్తపాలక! స ♦ మస్త చరాచర భూతజాల సం
త్రాతవు భారతీయసుఖ ♦ దాతవు వేదసమూహ చోరసం
ఘాతివి దేవతానికర ♦ నేతవు నీవనికొల్తు నెప్పుడో
కోతులపాలిదేవ! వర ♦ కుంజరహాద్రి పురీశ మాధవా! 61.

ఉ॥ శ్రీహరి కేశవా! కనక ♦ చేల ముకుంద సురారివందితా
సాహిణిమా రమారమణ ♦ సాధుజనావన లోకపాలనా
మోహనకార భూరమణ ♦ మోక్షవిదాయక! శ్రీనివాస ర
వ్యాహిమ భాస్కరా! వరద ♦ కుంజరహాద్రిపురీశ మాధవా! 62

చ॥ మనమున గర్వమూనియును ♦ మబ్బులతోడతి యాలమందపై
బెనుపగు రాళ్లవాన గురి ♦ పింపఁగఁ గొట్టెక కేలనిల్పి యా
వనమునమందు గోగణము ♦ వత్సములం దయఁబ్రోచినట్టి నిం
గానకొని మ్రొక్కి వేడెదను ♦ కుంజరహాద్రి పురీశమాధవా! 63

చ॥ క్రతువులకన్న యాగముల ♦ కన్న వ్రతంబులకన్న దేవతా
ప్రతతిభజించి కోర్కెలను ♦ ప్రార్థనఁ జేయుటకన్న భూమినీ
యతులిత పాదపద్మములె ♦ నాత్మను జేర్చి భజించువాఁడ నక్
కుతుకముతోడఁ బ్రోవఁగదె ♦ కుంజరహాద్రి పురీశ మాధవా!

చ॥ అలసు విభీషణాంగదులు ♦ యాశబరీమణి పాండవేయులున్
సలలితభక్తిమై గొలిచి ♦ సౌఖ్యప్రదంబగు నీకు దాపురన్
నిలిచిరిగాదె మున్నునటు ♦ నీదగు ప్రాపులభించు నంచు నే
గొలిచెద భక్తిమైయెపుడు ♦ కుంజరహాద్రి పురీశ మాధవా! 65.

ఉ॥ ఓసుగుణైక శోభితసు ♦ భోదయ మానస పంకజాత! యో
హాసకలామరస్తుత మ ♦ హోన్నత తేజ! జగన్నియామకా
దాసుడ దీనుడన్ జడుడ ♦ ధ్యానమొనర్చెద యెట్లు బ్రోచెదో
కోసలరాజ్య భారవహ ♦ కుంజరహాద్రి పురీశ మాధవా! 66.

ఉ॥ కర్మసముద్భవంబులగు ♦ కష్టపరంపరలందు మున్గియుం
తర్మద పారవశ్యమున ♦ దత్త్వ రహస్య మెఱుంగనైతి హా
నర్మ విభేదనంబులగు ♦ మానసిక వ్యధలెల్ల దీర్చినీ
కూర్మికి బాత్రు జేయగదె ♦ కుంజరహాద్రి పురీశమాధవా!67

ఉ॥ పూవులలోన దావివలె ♦ బుత్తడిలోన మెఱుంగుతేవనీ
పావనమైన తేజము ప్ర ♦ పంచమునందున నిండియుండనే
కావరవృత్తి యింద్రియ వి ♦ కారమునంబడి కాంచనైతినో
కోవిద భక్తపాళినత ♦ కుంజరహాద్రి పురీశ మాధవా! 68

ఉ॥ అద్దిర! నీమహామహిమ ♦ నద్భుతమొందగ సర్వలోకముల్
తద్దయు సృష్టిజేసియును ♦ తావకనామ మహాద్భుతంబులే
యుద్ధర గల్గజేసితివి ♦ యేసు! మహాత్మకు! బౌద్ధరూప! నిన్
కొద్దిగ సంస్మరించెదను ♦ కుంజరహాద్రి పురీశ మాధవా! 69.

చ॥ నిరతము భక్తిమై మిగుల ♦ నేర్పువహించి మెలఁగుచున్న యా
పరమ పతివ్రతామణుల ♦ భార్యలఁ బారఁగఁదోలి వేశ్యలం
గరము భయంబునం గొలువ ♦ కాలమహత్త్వము! నీమహత్త్వమా
గుఱుతుగఁ దెల్పరాదె వర ♦ కుంజరహాద్రిపురీశ మాధవా! 70.

చ॥ అనయ నికృష్ట కార్యతతు ♦ లంతటఁ జేయుచుఁ దద్విలోలతన్
పెనుపగు జారచేష్టలను ♦ బెల్లుగఁ జేసి సుఖించువారలన్
ఘనముగ సృష్టిజేసి "కలి ♦ కాల" మహత్త్వముఁ జూచుచుంటి
వా! గొనకొని మ్రొక్కవేడెదను ♦ కుంజరహాద్రిపురీశ మాధవా!

చ॥ సకలపురాణ గాథలను ♦ సంతసమారఁగవే పఠింపకన్
వికవిక నవ్వులాడుచును ♦ వేడుకమీరఁగ "ఇస్పిటాడ" గా
నొకరినిమించి వేరొకరు ♦ ఒంతులు వేయఁగఁ జూడఁగల్గెనో
కుకలుమ జాలనాశ! వర ♦ కుంజరహాద్రి పురీశమాధవా! 72

ఉ॥ త్రోవల నెంటిసంటిగను ♦ దోయజనేత్రలు నేగుచుండఁగాఁ
బావనమైనవారలనుఁ ♦ బట్టెడుభాగ్యముఁ గల్గెనంచు బ
ల్కావరమార నేగెదరు ♦ కాలమహత్త్వమొ! నీమహత్త్వమో
కోవిదవంద్య తెల్పఁగదె ♦ కుంజరహాద్రిపురీశ మాధవా! 73.

చ॥ పరుల ధనంబులం గనిన ♦ పారముదంబునుఁ జెందువారినిన్
బరవనితా శిరోమణులఁ ♦ బట్టఁగఁజూచెడి దుష్టచిత్తులన్
గరుణవిహీనులం "గలి ♦ యుగంబునఁ" బుట్టఁగఁ జేసితౌర నీ
గురుతరమా ప్రభావమొకొ? ♦ కుంజరహాద్రి పురీశ మాధవా!

ఉ॥ కూటికి గడ్డకై యెపుడుఁ ♦ గొంపలముంచెడి కూటపాత్ర్య బా
హాటులె యీవిశాలజగ ♦ మంతట నిండిచెలంగుచుండ యిం
టికేకి ధర్మశాస్త్రములు ♦ యీకలికాలము నింతెఁదెచ్చె ప
త్కోటులికెందుఁ బోఁగలరు ♦ కుంజరహాద్రి పురీశ మాధవా!

చ॥ అనవరతంబు సోమరిత ♦ నంబున నాటల పాటలందుఁ బ
ల్పెనుపగు జారచేష్టలను ♦ పెద్దలదూషణ మున్గితంచు నీ
మనమున వీడఁబోకుమ స ♦ మంచిత బుద్ధిని వేడువాఁడ చే
కొనినను బ్రోవరాదె! వర ♦ కుంజరహాద్రి పురీశ మాధవా! 76

ఉ॥ కాలము! వైపరీత్యము! వి ♦ కారపు చేష్టలు మానవాళికిఁ
లీలలటంచుఁ దెల్పితివ? ♦ రేలుఁ బవళ్లును మత్తువస్తువుల్
గ్రోలి దయావిహీనులయి ♦ గొంతులఁ గోయఁగఁజూచినట్టి పెం
గూళలు నిండినారుభువి ♦ కుంజరహాద్రి పురీశ మాధవా! 77.

ఉ॥ భాసురలీల సియుఖల ♦ భారతమాత సుభిక్షితంబునై
గాసిలివేగుచుండ! జన ♦ కా కృప లేకను పేక్షఁజేయ కే
దోసమొనర్చె మాజనని ♦ తొందర తన్నెటిగింపుమయ్య! యో
కోసలరాజ్య భారవహ ♦ కుంజరహాద్రి పురీశమాధవా! 78.

ఉ॥ దైవముదూరువారు పర ♦ దారధనాదులఁ గోరువారు శ్రీ
సేవలఁ జేయువారు రిపు ♦ సేనలఁ గాంచియుఁ బాఱువారుహా
కావుమటంచు వేడినను ♦ ఖండనఁజేసెడివారుఁ బుట్టిరే
కోవిదవందనీయ వర ♦ కుంజరహాద్రి పురీశమాధవా! 79.

ఉ॥ జ్ఞానము లేని మర్త్యుఁడు ప్ర • శాంతము లేని తపస్వి బోధనా
జ్ఞానము లేని యొజ్జసుగు • ణంబులు నేరని శిష్యుఁడుర్ సదా
దీనతఁగుందు సాధువు త్వ • దీయ కృతజ్ఞత లేనివాఁడు పెం
గోనను నుండ నేమగును • కుంజరహాద్రి పురీశ మాధవా! 80.

చ॥ శ్రమదమ శాంతి దాంతి ముఖ • సద్గుణముల్ విడనాడి రేపగా
త్రమిజపము ఖ్యసత్క్రియల • తద్దయు యాగతపాది కర్మలన్
కమలజనేత్రుఁ గొల్చుటలు • క్ష్మాసురులెల్లరు వీడినారు రా
ము మదినిఁగొల్చువారె మృగ • ముఖ్యవరాద్రి పురీశ మాధవా!

మ॥ కినిమాలంచను డ్యాన్సులంచు మఱిసం • గీతాది పెక్కింగళా
ససయాధిక్య ప్రదర్శనేక్షణ మహా • సక్తిం ప్రజల్ కాలముర్
అనయంబీధర బుచ్చసాగిరి మనం • బందింత ధ్యానింపకిర్
నినుసింహాద్రిపురీశ యీశ సుగుణా • నీకాక రామాధవా! 82

మ॥ అనయంబీనరకోటి "హోటలులల, ర • స్టారెంట్లలో, లంబిహా
మున జాంగ్రీలును, దూదిపేడలు మఱిర్ • బాంబాయిహల్వాలనుఁ
దిను బ జన్మకు సార్థకంబనిరి త్వ • ద్దివ్యాగ్రఘ్యులర్ వీడి ధా
రుణి సింహాద్రి పురీశ! మానవులు కా • రుణ్యాకరా మాధవా!

ఉ॥ ఆకులకంచు, పోకలక • టంచు, మఱిర్ సిగరెట్లకంచు, బం
గ్యాకున కంచుఁ, జట్లలక • టంచును పెక్కువిధంబు ఖర్చులర్
యాకలి కాలమంచునను • జెంతయుఁ జేసెదు వారుకాని నీ
ప్రాకటసన్నుతి శ్రేదచిత • పాదములర్ ధరఁబోషఁ జేయరే
యాకలిచిత్ర మేమొకో మృ • గేశవరాద్రి పురీశ మాధవా!84

చ॥ బలిజలు కాపులుఁ మఱియు ♦ మస్లిములంతట మారువాడులుం
బెలుచవణిక్ప్రణత్వమునఁ ♦ బృథ్విని దేజరిలంగ వైశ్యులుఁ
బలుపగు వంశవృత్తులను ♦ మానితదన్యత సంచరింపఁగా
నలరును వంశధర్మములు మృ ♦ గాధిప శైలపురీశ మాధవా!

ఉ॥ కుమ్మరు లుప్పరుల్ బలిజ ♦ కోటులు కాపులలక్షులుఁ మఱిఁ
గమ్మరులుఁ సరాబులును ♦ గ్రమ్మరఁ గల్లెడి పెక్కుజాతులుఁ
న్నిమ్మహినుండ శూద్రులను ♦ జేర్పఁబడంగను సాధ్యమేకులాల్
గ్రక్కెమ్మను వృత్తిరీతుల మృ ♦ గాధప శైలపురీశ మాధవా! 86.

చ॥ పసితనమందె పెండ్లిలు ♦ బాలుర కెంతయుఁ జేయుటం గదా
యసమ వితంతుసంతతులు ♦ నక్కట లోకమునందు నిండె బల్
వ్యసనములందు గుందుచును ♦ బాతిక కార్య విలోలురైరి యీ
వ్యసనము బాపరాదె మృగ ♦ రాడ్గిరి పట్టణనాథ మాధవా! 87

చ॥ ప్రజలను రక్షసేయుటయె ♦ రాజులనీతి యటంచు శాస్త్రస
ద్ద్విజములు చాటుచుండగను ♦ వారిరి నీకలికాల మందునఁ
బ్రజలను భీకసేయుటయె ♦ పౌరుషవృత్తి యటంచు నెంచ రా
డ్ద్విజములఁ జెండవేల మృగ ♦ రాడ్గిరి పట్టణనాథమాధవా!88.

చ॥ ధనములవీడి వైభవము ♦ తద్దయుమాని సుఖంబు లన్నియుఁ
ఘనగుణమొప్పఁ ద్రోచియును ♦ గ్రమ్మరలాభకరంపువృత్తిమా
ని నిజసుఖంబు లెంచకను ♦ జేర్పునదెప్డు "స్వదేశ" సేవయే
గానకొనిచేయు గాంధికినిఁ ♦ గొబ్బునతద్ధిత రోటికిమ్ము వే
మనగ చిరాయురోన్నతి ద్వి ♦ పాదివరాద్రి పురీశ మాధవా! 89

ఉ॥ సాగరమందునగ్ని మఱి ♦ తొన్మరి రాళ్లవనంబులందునం
బ్రోగుగ కంటకంబులను ♦ బొల్పెనలారెడు రీతినున్నతిన్
వేగనినట్టి ధీరులకు ♦ నిచ్చితి తుచ్ఛసుతాళి చిత్ర మే
మోగదె దీనపోష! మృగ ♦ ముఖ్యవరాద్రిపురీశ మాధవా!

చ॥ పసిఁడికిఁదావి యబ్బినదొ ♦ బల్పగుకాంతులు పూవుకబ్బెనో
అనసుయ శోధనైక సుగు♦ణాఢ్యుఁడు పండితమోతిలాలుకున్
అసమగుణ ప్రభావప్రతి ♦ భాధికు జవ్హారిలాలుఁ బ్రేమతో
నొసఁగుట నీప్రభావము మృ ♦ గోత్తమ శైలపురీశమాధవా!91

ఉ॥ ధారుణి నంటిబిడ్డలవి ♦ తానము ప్రమందగఁజూచి ధీరుఁడౌ
శారదుగారు "బిల్లు" కడు ♦ సౌఖ్యముఁ గూర్పఁగ మానవాళికిం
గూరిమితోడ నేర్పఱచెఁ ♦ గొబ్బునదానిని వృద్ధిఁజేయువే
కోరినుతింతు నిన్మదిని♦ కుంజరహాద్రి పురీశ మాధవా! 92.

చ॥ భరతసుపుత్ర వీరులయి ♦ పాండితిగల్గిన ధీవిశాలురై
ధరణినిఁ బుట్టినందులకు ♦ దానవభంజను సేవమాని యే
వరునఁ జరించిరన్ యముఁడు ♦ వారకకింకరు లేమిజేతురో
గుఱుతుగదెల్పరాదె! వర ♦ కుంజరహాద్రి పురీశ మాధవా!93.

ఉ॥ వాసనలేనిపూవు పరి ♦ వారము లేని మహీధవుండు వి
శ్వాసము లేని మైత్రి హరి ♦ సంస్తుతిఁ జేయనినోరు బాణ వి
న్యాస మెఱుంగనట్టివిలు ♦ నాయకుఁడున్ వృథయంద్రు కాదె
యో! కోసలరాజ్య భారవహ ♦ కుంజరహాద్రిపురీశ మాధవా!

ఉ॥ సర్వమునీమయంబు మఱి ♦ సర్వమయుండవు నీవు నీజగ
న్నిర్వహణ ప్రవీణతను ♦ నేగమనింపక శూన్యబుద్ధినై
గర్వముతోడనుంటి కలి ♦ కాలపుటజ్ఞతఁ దీర్పనీవెనా
కుర్వరనంచు నమ్మితిని ♦ కుంజరహాద్రి పురీశమాధవా! 95.

చ॥ అరసితి సంద్రముల్ జలక ♦ మాడుచునుందు వటంచుఁగానినాం
తరములఁ జొచ్చితి న్విహర ♦ ణం బొనరించెదవంచు నెందునీ
యొఱపును గాంచనైతి సయ ♦ యోశ్రమఁ బెట్టక నీదురూపముం
గురువర జూపరాదెవర ♦ కుంజరహాద్రి పురీశ మాధవా! 96.

చ॥ పరుగిడు మేఘరాజములపైఁ ♦ గనరావు, సుగంధ బంధుర
స్ఫురిత సమీరచుందుఁ బొడ ♦ సూపవు గాఢమహాంధకార ని
ర్భరతర కందరంబులఁ గను ♦ పట్టవు నిన్నెటుఁ గాంతునయ్య! శ్రీ
గురువర దెల్పరాదె వర ♦ కుంజరహాద్రి పురీశ మాధవా! 97.

చ॥ భువనములెల్ల గర్భమునఁ ♦ బూనివహించిన నిన్ను నెన్న మా
నవుఁడను దుర్బలుండనగు ♦ నాకు దరంబె భవత్ప్రభావ వై
భవముల నెన్నుశక్తినిను గృ ♦ పామతివై దయసేయరాదె యో
కువలయ మేచకాభ్రనిభ ♦ కుంజరహాద్రి పురీశమాధవా! 98.

చ॥ ఇనకులవల్లభుం దలఁప ♦ కెవ్వడహంకృతి మూఢచిత్తుఁడై
మనుజులఁగొల్చునో యతఁడు ♦ మాధవుదాపునఁ జేరడంచు నా
మనమున నెంచి "మారమణ ♦ మాంపరిపాలయ" యంచు వేడచే
కొనఁగను జాలమేల వర ♦ కుంజరహాద్రి పురీశ మాధవా! 99.

ఉ॥ ఆరసిసర్వదేశముల ♦ నంచితకీర్తిని నేలునట్టి శ్రీ
జారిజసార్వభౌమ! గుణ ♦ శాలికి మేరికి వారివారికిన్
ధారుణి సర్వసౌఖ్యములు ♦ దారతనిచ్చి సుఖంబు నింపవే
కోరినుతింతు నిన్నదిని ♦ కుంజరహాద్రి పురీశ మాధవా! 100.

ఉ॥ ధారుణి దొండ్లవాగుపుర ♦ ధామమునం దమభక్తుఁడైన పిం
జారుల వంశమందు గుణ ♦ శాలి హుసేనుజనించి సౌఖ్యమిం
పారఁగ బాబుబీని నిజ ♦ పత్నిగఁ జేకొని నిదునామమే
కోరినుతించెనంద్రుడు వర ♦ కుంజరహాద్రి పురీశ మాధవా! 101

ఉ॥ వారికి బాబుసాబు బుధ ♦ వర్యుఁడు నాయికసాబు నిర్వురిం
పారఁగ నాత్మజాతులయి ♦ వర్ధిలుచు న్నిజభక్తిశోడనీ
ధారుణి దానకస్మరణ ♦ తత్పరమానసులై ముదాననిం
గోరకిలూర వేడిరట ♦ కుంజరహాద్రి పురీశ మాధవా! 102.

చ॥ సకలగుణాల వాలయగు ♦ సాధ్వి హుసేనమఁగూడి బాబుసా
బకలుష చిత్తుఁడై సుగుణు ♦ నాత్మజు నీవెహరీ! యటన్న న
న్నొకని దదప్సితార్థమిడ ♦ నుద్భవమొందితి బాబుసాబనన్
కుశవి త్ర కృష్ణక వణ ♦ కుంజరహాద్రి పురీశ మాధవా! 103.

సర్వం శ్రీ కృష్ణార్పణమస్తు.

వలయువారు .—

డి. బాబుసాహేబు, నంహాద్రిపురము.

అని వ్రాయవలెను.

పోషకులు.

మ-రా-రా-శ్రీ సి. జి. వెంకటరెడ్డిగారు, దొండ్లవాగు.

,, యస్. కొండాచారిగారు, ,,

,, గుత్తి బాలోజి శ్రీబాలరాజేశ్వరి నాటకసభ, ప్రొప్రయిటరు,
సింహాద్రిపురము.

,, హెచ్. రాజన్న డాక్టరు. ,,

,, వై. వి. శేషయ్య, కరణము ,,

,, సి. లక్ష్మిరెడ్డి. ,,

,, కె. నబీసాహేబు. ,,

,, యస్. ఖాసింసాహేబు ,,

,, మిఠాయి [illegible] సాహేబు ,,

,, శి. పెద్దనరసప్ప ,,

,, శి. పెద్దహిమాంసాహెబు ,,

,, జె. జాన్. ఎ. ఎల్. టి. యస్. హెడ్ మాస్టరు

,, కె. మోజెస్ కంపౌండర్ [illegible]

,, టి. ఆబ్రాము ,, కమలాపురము.

,, కొత్తపాటి కొండయ్య. [illegible]

,, మూలా లక్ష్మినారాయణస్వామి తాడిపత్రి.

,, కొమ్మా [illegible] రెడ్డి [illegible]

,, యం. రామిరెడ్డి గ్రా. మే. [illegible]

,, పెద్దిరెడ్డి రామిరెడ్డి గ్రా. మే. రామిరెడ్డి [illegible]

,, హనుమంతరావు ,,

,, టి. తిమ్మారెడ్డి రిజిష్టరుఆఫీసు గుమస్తా వేంపల్లె.

,, వై. నారాయణరెడ్డి నేటివ్ డాక్టరు అగుమూరు.

,, డి. పుల్లారెడ్డి. నక్కలపల్లె.

,, రామచంద్రారెడ్డి గ్రా. మే. లావనూరు.

[illegible] సహాయకులకు నాకృతజ్ఞతాభివందనములు.

మ॥ మిత మాహారము నిద్రనన్నిట మితం
జేసున్న నారోగ్యమున్
మతి యౌన్నత్యముఁ గాంచు నన్ననుడి సం
భావించి నే నెప్పుడున్
అతిజాగ్రత్తను నీదు దేహమును నే
నా సత్తితోఁజూచి వి
స్మృతి భక్తిన్ గొలువంగఁ జూడవె ॥స్మృ॥౮౧

మ॥ ఫలముల్ ధాన్యము నీరముల్ వెలయఁగా
వానిన్ ససంతృప్తులై
కలికాలంబని, బ్రహ్మదూరుచు కుమా
ర్గంబేగుచున్ బ్రష్టులై
బలమున్ బుద్ధిని మాపు వస్తుతతి నిం
పారంగ భక్షింతు, రా
యాల వాటుల్ మదిఁ జేరనివ్వకు ॥స్మృ॥౮౨

మ॥ మనుజుండెవ్వఁడు రేపు మాపనుచు క
ర్మస్వీడి భోగంబునన్
దనువున్ దన్పఁగఁజూడ నెట్టులగనున్
దార్ఢ్యంబు, నిర్వీర్యమై
జనఁడే? దేహపరిశ్రమన్ సలిపినన్
శక్తింగడింపంగ నై
మన సానందమునందుఁ దేలదె ॥స్మృ॥ ౮౩

మ॥ ప్రిమదంబివ్వఁగ దేహ బాధలను నా
పై వీడఁగాఁజేయు, శో
క, మనః క్లేశము లెల్లఁ బాప సుమనః
కాంతిఁ గడింపంగ, శ
క్తి మహాంధయబాలరారు నిద్రగన, రా
త్రిఁ నన్నురక్షించి; ధ
ర్మము నే రేపునుఁజేయఁ జూడవె ॥నృ॥ ౮౮

—:ప్రార్థన:—

శా॥ ముత్యంబుఁ బగడంబు వేఱయిన నా
మోదంబుకై యొక్కటై
నిత్యంబూడఁగఁ బేర్మి దారమున నీ
నేర్పొందఁగఁ గూర్చి, నీ
సత్యంబుంగన మంచితీ జగతి యా
సత్కర్మఁ బాలింపఁగా
నత్యంతంబగు తెల్వి నివ్వుము ॥నృ॥ ౮౯

శా॥ ప్రత్యూషంబున నిద్రలేచి ప్రకృతిఁ
రాజిల్లఁగాఁ గాంచి, యా
కృత్యంబందునఁగల్గుసేద నడచఁ
యే స్నానుఁడై నిష్ఠతో
నిత్యానంద సుఖంబుకై ప్రభుని నిఁ
నిత్యంబులోఁదల్ప, నా
క త్యంతాశనుఁగల్గఁ జేయుము ॥నృ॥ ౯౦

మ॥ ధరపై నెన్నఁగ దల్లి దండ్రులు గురుల్
దైవంబుల న్భావనన్
స్థిరమై నామదినుండఁ జేసి మఱి నా
శ్రేయంబుకై వారినిన్
నిరతంబున్ నుతిఁజేయ బుద్ధినిడు, నే
నీపాదముల్ జేరనా
కరుదే నాశ్రయమంచుఁ దెల్పుము ॥నృ॥ ౨౧

మ॥ బయటన్ గార్యముఁ జేయఁబోవు తఱినా
భావంబులో శాంతినిన్
దయతో నివ్వఁగరమ్ము; మద్గృహము సం
తాపంబు లేకుండఁగా
నియతిన్ బాలనఁజేయ లక్ష్మినిడు; నే
వృత్తిన్ జనన్ సిద్ధి, క
ర్మయు సంరక్షణనీదు భారమె ॥నృ॥ ౨౨

మ॥ గృహసంరక్షణకై ధనంబు నిల నా
ర్జింపఁగ నేఁబోవుచో
సహకారంబు నొసఁగు; నీచులను నే
సాహాయ్యముం గోరకన్
వహియింపందగు శక్తినిమ్ము; సమ భా
వంబొప్పఁగా నెల్లరన్
మహిలోఁ గాంచఁగ దృష్టినిమ్ము ॥నృ॥ ౨౩

మ॥ అతిథిన్ గాంచిన విష్ణువంచు మదిలో
నానందముల్ బొంగ గా
నతి నమ్రత్వముఁ దోఁపగాఁ గొనుచునే
నన్నాది పాద్యంబు లు
న్నత పీఠంబున మధ్యహాంబు దనువర్
నాయంది దోపంగ స
మ్మతితో సేయఁగ కోర్కెనిమ్ము ॥నృ ౯౦

మ॥ సుగుణుల్ భూసురులున్ మహాత్ములును దే
శోద్ధారులు తేజులున్
స్వర సాహిత్య విశేష పారగులు స
ర్వశ్రేష్ఠులౌ సత్కవుల్
వరణీయంబగు సజ్జనాళి బుధు లె
వ్వారన్ గనన్ నమ్రతన్
నరయన్ పాదములొత్తఁ దెల్పుము॥నృ ౯౧

మ॥ తగపౌ కార్యమునం బ్రయత్నమున, ను
త్సాహంబుతోఁ జేయ నం
దగు దుఃఖంబు భరింప సాహసము కా
ర్యంబంతటన్ జూపఁగాఁ
దగు, శక్తిన్; విఫలంబులే విజయ సౌ
ధంబెక్క సోపానమున్
నగు మార్గంబు లభింపఁజేయవె ॥నృ॥ ౯౨

మ॥ జలమందగ్నియు వహ్నియందు జల మ
శాంతంబు నొప్పారు న
ట్లిలలో దుఃఖము కష్టమున్ సుఖము నా
హృత్సీమ నన్యోన్యమై
కలఁచున్ పీడవుగాన, నొక్కటిగ నా
కంటన్ గనన్ నేర్పు; మీ
యులలన్ మార్గాసి దేఁ దెల్పుము ॥నృ ౩

మ॥ హృదయంబందు జనించు భావనలు ని
ర్భీతిన్ వచింపంగ, న
మ్మోదమున్ నెల్లడఁజూప, దీనులను నే
మోదంబుతోఁ గావఁగా
సదయుల్, దుర్జనులందు నన్నిటను నా
స్వామిన్ నినున్ గాంచ; సం
పదలన్ ద్యాగముఁ జేయ నేర్పుము నృ ౪

శా॥ ఆయాకాలము నందు ధర్మముల నా
యాకాలముం జేయఁగా
నేనే జీవికి నెట్లొనర్చ దగునో
హృద్యంబుగాఁ జేయు, నీ
మాయా కల్పిత తృష్ణపీడఁగను నీ
మార్గంబుఁ జేపట్ట నీ
కై యాసల్ చిగురొత్తఁ జేయుము ॥నృ ౫

మ॥ వరుశైశ్వాదల నింపఁజేయుగవ నే
పావంబులో జిక్కఁగా
పరియంగా దాడివి ఏడబోధుమునకుఁ బు
ష్టంబై తలఁద్రిప్పల్ దకన్
నరసింహా! భువి గర్జనంబునను బం
తన్ వీడ్చఁగాఁ జాటి న్యా
మరియాదన్ గననేర్చు మెల్లెద ॥నృ॥ ౯౬

మ॥ అరిషడ్వర్గము మాప నీడలను సే
హార్షంబుతోఁ దాల్చి, సు
స్థిరమై యొప్పెడి ధర్మమున్ నడుపగా
శీలంబుచే నొప్పఁగా
పరశంభైనటు బల్కు బల్కులు నహిం
సామార్గముల్ ఏపుచున్
మరలన్నున్న భుజంబు దట్టుము ॥నృ॥ ౯౭

మ॥ పరికృతిన్ వింతగు సృష్టి గర్భమునమున్
భాసిల్లు చిత్రింబు మా
మక దృష్టిన్ బొడగట్టఁ జేయు మమలం
బౌ నీదు తేజంబు సా
దు కవిత్వంబను దర్పణంబునను ని
రుప్తంబులౌ వృత్తముల్
ఆకశంక ప్రతి బింబముల్ గన ॥నృ॥ ౯౮

మ॥ సఫలశ్శోభిల మంజు వాగ్విభవమున్
సాహిత్య సంసిద్ధిఁ గ
'ఉభయాంబుల్ గనధైర్యమున్ మఱి వచ
స్సంగాత్రమున్ నేర్పునన్
శుభముల్ వీడిన, సంకటంబు గనినన్
శోకంబునన్ ధైర్యమున్
అభయంబౌ జన హస్తమిమ్ము ॥నృ॥ ౯౯

శా॥ దేశారాధనఁ జేయ నిశ్చయము నా
దేశంబు నాకిచ్చి యీ
దేశంబందున నున్న సోదరులతోఁ
దేలంగనో, మున్గనో
ఈశా! జూడఁగ నిమ్ము నాదు మదిలో
నే తెంచు నిబ్బందులన్
నాశాభంగముఁ జేయనివ్వకు ॥నృ॥ ౧౦౦

మ॥ మదిలో స్వార్థమునిల్పి మాటల మహా
త్మ త్యాగముంజాటి నె
మ్మది నొక్కింతయుఁ జేయఁజాల కిలనా
త్మన్ దూరి గోల్పోయి యే
పదియార్లో గడియింప దేశ మెవుడున్
బంధంబులన్ గట్టి, సం
పదతోఁ దూగిన నేల? కాల్పన? ॥నృ॥ ౧౦౧

శా॥ నీచంబై నటువంటి వృత్తులను వ
ర్ణింపంగ దుస్సాధ్యమౌ
నాచారంబులఁ బొట్టకోస మిల దే
హంబిమ్మ జీవింప, పూ
ర్వాచారంబని చెప్పఁ జూతురకటా!
హాస్యంబుగాఁదోఁటు; మూ
ర్ఖాచారంబు లటంచుఁ జాటవె ॥నృ॥ ౧౦౨

మ॥ నదులేరీతిగ వంకరల్ దిరిగి, సం
ద్రింబొప్పుగాఁ జేరు న
ట్లు దయన్ బూర్వు లనేక మార్గముల నా
లోకింపఁగా దేవునిన్
ముద మొప్పారఁగ జేసిరీ మతములన్
మోదంబుతోఁ బోన రే
మది యీర్ష్యన్ గన నేల? శీలమె? ॥నృ౧౦౩

శా॥ ఈజన్మంబున, నంత్యకాలమున నే
వృత్తిన్ మదిన్ దోఁచు నం
దే జన్మంబును గాంచు నంచు భగవ
ద్గీతా రహస్యంబునౌ
నాజన్మాదిని లేని సంస్మరణ నం
త్యంబెట్టుఁ జేయుంగనౌ
ఆజన్మాంతము దాఁక నేర్పవె, ॥నృ॥ ౧౦౪

మ॥ హారియం ద్దే మది నిల్పి దుష్కృత జలధిన్
నాయాసమ్మే లేక సం
తరియింపం గలవంచు నాకు దెలిసెన్
తారాణ బ్రిష్ఠోదు డే
పరచింతన్ నిలపీడి యింద్రియముల౯
బంధించి లోదృష్టితో
హరి నీ తేజముఁజూచు చున్నఁడా?॥నృ ౧౦౫

మ॥ ధరలో సర్వము వృద్ధిగాంచఁగను త
ద్ధర్మంబుఁ గాపాడి సం
బరమున్ ధోఁపఁగ సౌఖ్యముల్ నెఱపి స
ద్భావంబుతో నెల్లరున్
నరయన్ నీదగు మార్గము న్దెలుపు; స
త్యంబెల్లరున్ గాంచఁగా
మరలన్ గొల్పుము; మోక్షమిప్పుము నృ॥౧౦౬

మ॥ ప్రభువా! నీదగు రూపమున్ మహాత్మునే
వర్ణించితిన్ గాని నే
సభలన్ మెప్పును గాంచఁగాదు మఱి నీ
సామ్రాజ్యమున్ జేరునా
యభిలాషన్ గయికొంటి నిద్దిపలయున్
నాచంద్ర తారార్కమై
అభయం బిప్పుము భక్తకోటికి ॥నృ॥ ౧౦౭

మ॥ మురసంహారక! సాధుపోషక! రమా
మోదాను సంధాయకా!
కరిసంరక్షక! దీనబాంధవ! కటా
క్షశ్రీలఁ జెల్వొందఁ నే
బరమార్థంబును బొందఁగా కృతిని నీ
పాదార విందంబుపై
అరుణాకాన్కగఁ జేర్చితిన్ గొను ॥వృ॥౧౧౧॥

మంగళమహా శ్రీ

గారవము నింపెసఁగ కాంతివెదజల్లు సుర
కాంతలును బాడి నుతిసేయన్
నారి, రమగూడికొని, నాకమున వెల్గుగను
నారదుఁడు కీర్తనలు బాడన్
క్షీరుఁడు, సురారి సుతు, దృష్టినిను జేరగను
తేజమును నింపి గడతేర్చన్
వారకను గాచితివి; పాదములె దిక్కనుచు
బ్రార్థనలు నర్పెద నృసింహా!

ఓం శాంతిః శాంతిః శాంతిః

సర్వం శ్రీ కృష్ణార్పణమస్తు.